క్లుప్తంగా

100 మందికి వైద్య పరీక్షలు



గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి కమలకుమారి

అరకులోయ రూరల్: మండలంలోని మాదల పంచాయతీ దాబుగుడ గ్రామంలో ఇన్స్‌ప్రా సంస్థ ఎం.డి. రూ.60వేల ఆర్థిక సాయంతో గిరిజన సంఘం, శారద ట్రస్టు, అల్లూరి విజ్ఞాన కేంద్రం సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 100 మంది గిరిజనులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గన్నెల పీహెచ్‌సీ వైద్యాధికారి కమలకుమారి, వైద్య సిబ్బంది సేవలందించారు. గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, నాయకులు రమేష్ రామన్న, రామారావు పాల్గొన్నారు.

స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం



విద్యార్థికి ప్రవేశపత్రాన్ని అందజేస్తున్న హెచ్‌ఎం మోహన్‌రావు

అరకులోయటౌన్: ఓపెన్ స్కూల్ అడ్మిషన్‌లు ప్రారంభమైనట్టు ఎంఈవో టి.మోహన్‌రావు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2024–25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్‌లు ఈ నెల 1వ తేది నుంచి ప్రారంభమయ్యాయని, 27వ తేది వరకు గడువు ఉందన్నారు. అపరాధ రుసుంతో సెప్టెంబర్ 9వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు

రుణ బకాయిలను గోకవరం డీసీసీబీలో చెల్లించాలి

గంగవరం : మండలంలోని మొల్లేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రుణాలు పొందిన రైతులు వారి బకాయిలను నేరుగా గోకవరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచ్‌లో మాత్రమే చెల్లించాలని సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి వీరబాబురెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొల్లేరు సొసైటీ కార్యదర్శి జయరాజు ప్రస్తుతం విధుల్లో లేరని, పరపతి సంఘం బకాయిలను రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నట్టు కొందరు రైతులు నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో రుణ బకాయిలు ఆయనకు చెల్లించవద్దని సూచించారు. గోకవరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో బకాయిలు చెల్లించి తగు రశీదులు పొందాలన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



ఎంపీపీ ఉషారాణి

అరకులోయ రూరల్: గ్రామల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీపీ రంజపల్లి ఉషారాణి తెలిపారు. ఆమె శనివారం మాట్లాడుతు మండలంలో 14 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్యంపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో చెత్త చెదారాలు పేరుకపోతున్నాయని, ఈగలు, దోమలు ప్రబలకుండా ముందస్తుగా ఫాగింగ్ పనులు నిర్వహించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు.

ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలి

మారేడుమిల్లి: ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆ రోజు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించాలని వనవాసీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ గొర్లె అనిదీప్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటా ఆగస్టు 9న నిర్వహించనున్న ఆదివాసీ దినోత్సవం రోజున ఆదివాసీలు తమ హక్కులు, పోరాటాల ప్రకటిండచంతో పాటు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రదర్శనకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఆదివాసీల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివాసీల పరిరక్షణ కోసం ఆగస్టు 9న జాతీయ సెలవు దినంగా ప్రకటించడంతో రానున్న భావితరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం



జి.మాడుగులలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారులు డాక్టర్ రవిచంద్రశేఖర్, డాక్టర్ శశికాంత్

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పర్యటించి, స్థానికులకు తల్లిపాల ఆవశ్యకతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవోలు, వైద్యులు, పలువురు ప్రముఖులు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకి తల్లి పాలుతోనే ఆరోగ్యమన్నారు, బిడ్డకు తల్లిపాలు కచ్చితంగా పట్టాలన్నారు. డబ్బాపాలు పెట్టొద్దని చెప్పారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రపాలు తాగించాలన్నారు. దీంతో శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.తల్లిపాలే బిడ్డకు వరమన్నారు. రక్తహీనత నివారణకు వీలుగా బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిశువుల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

అరకులోయ మండలంలోని మాడగడ పంచాయతీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో శారద, సూపర్‌వైజర్లు పార్వతి, అరుణ, హెచ్‌వి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో గల కిలగాడ పంచాయతీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో వరహాలమ్మ , కిలగాడ పీహెచ్‌సీ వైద్యాధికారి పి.శిరీష, సూపర్‌వైజర్లు రాజేశ్వరి, జయభారతి,వి జయలక్ష్మి, వైద్య సిబ్బంది సుబ్రహ్మణ్యం, కృష్ణవేణి, వేదవతి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని గోమంగి వారపు సంతలో జరిగిన కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి కిరణ్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయ రూరల్): మండల కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమం జరిగింది. గర్భిణులకు నూతన దుస్తులు, పసుపు, కుంకుమ, గాజులు ఇచ్చి ఆశీర్వదించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఎంపీడీవో నగేష్, డాక్టర్ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో వైద్యాధికారులు డాక్టర్ ఈ. రవిచంద్రశేఖర్, టి.శశికాంత్, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లుకు సీడీపీవో సువర్ణమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి ఎన్.ప్రకాష్,హెచ్‌వీ బి.రత్నం, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి అచ్యుత్, ఐసీడీఎస్ సీడీపీవో వరలక్ష్మి, సూపర్‌వైజర్లు వలసమ్మ,మోహిని, కృష్ణకుమారి పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో సీడీపీవో విజయకుమారి గర్భిణులు, బాలింతలకు పలు సూచనలిచ్చారు. పాలిచ్చిన తరువాత బిడ్డను వెంటనే పడుకోబెట్టవద్దన్నారు. కొంత సమయం బిడ్డను తల్లి తన భుజాలపై ఉంచి లాలించిన తరువాత పడుకొబెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు, సూపర్ వైజర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సంధ్యారాణి ,అంగవాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో ప్రసన్న, సూపర్‌వైజర్లు సత్యనారాయణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.ప్రశాంతి, చిరంజీవి, స్వరూపరాణి, మంగ, హైమలత, కరుణమ్మ, ఏఎన్‌ఎం రత్నకుమారి పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.జయలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించి తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, సోమలమ్మ, చిలకమ్మ, హెల్పర్ లక్ష్మి, ఆశ కార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వసంతాల కళావతి, సుశీల, కృష్ణవేణి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని చెరకుంపాలెంలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి, ఏఎన్‌ఎం, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



రంపచోడవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



అరకులోయలో గర్భిణులకు సీమంతలు చేస్తున్న అధికారి సంతోషికుమారి



కిలగాడలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది



గోమంగిలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారి కిరణ్‌కుమార్ తదితరులు



గూడెంకొత్తవీధి అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారి అచ్యుత్, సీడీపీవో వరలక్ష్మి, సిబ్బంది



లూసంలో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో విజయకుమారి



చెరకుంపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం ప్రదర్శన

వీవోఏలకు శిక్షణ



మాట్లాడుతున్న హెచ్‌ఆర్ ఏపీఎం ప్రసాద్

పెదబయలు: మండలంలోని డ్వాక్రా స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలు జీవన ఉపాధి కోసం అవగాహన పెంచాలని పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల హెచ్‌ఆర్ ఏపీఎం ప్రసాద్, ఏరియా కో–ఆర్డినేటర్ రమణి చెప్పారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మండలంలో వీవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ కుటుంబం ఆదాయ మార్గాలపై డ్వాక్రా స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన పెంచాలన్నారు. మండల సమాఖ్య ద్వారా వారికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల పొదుపు, బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఏపీఎం సీహెచ్ కళావతి. వెలుగు సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

గంజాయి సాగు, రవాణా చట్టరీత్యా నేరం



లూసంలో గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటరమణ, ఎస్‌ఐ లోకేష్‌కుమార్

కొయ్యూరు: మండలంలోని మర్రివాడ పంచాయతీ లూసం, బూదరాళ్ల పంచాయతీ సాకులపాలెంలో గ్రామస్తులకు నూతన చట్టాలపై సీఐ వెంకటరమణ, ఎస్‌ఐ లోకేష్‌కుమార్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన చట్టాలు, హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గంజాయి సాగు, రవాణా చట్టరీత్యా నేరమన్నారు. గిరిజన రైతులు గంజాయి సాగు వంటివి విడనాడి వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అందరికీ మంచిపేరు తీసుకురండి

గ్రామాలకు పోతురాజుబాబు విగ్రహాల వితరణకు ఏర్పాట్లు

అడ్డతీగల: గిరిజనుల అభ్యర్థనల మేరకు 50 గ్రామాలకు పోతురాజుబాబు రాతి విగ్రహాలను పవనగిరి సేవా ట్రస్ట్ ద్వారా వితరణ చెయ్యడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పవనగిరి వ్యవస్థాపకుడు తణుకు వెంకటరామయ్య తెలిపారు. పవనగిరిని క్షేత్రాన్ని సందర్శించే వివిధ ప్రాంత గిరిజన భక్తులు పోతురాజుబాబు, లవకుశలు విగ్రహాలను కోరుతున్నారని చెప్పారు. ఈ మేరకు విగ్రహాలను వితరణ చేయడానికి దాతలు అంగీకరించారన్నారు. విగ్రహాలు కావాల్సిన వారు సర్పంచ్, గ్రామ అర్చకుడి సహాయంతో పవనగిరి క్షేత్రంలో దరఖాస్తును నేరుగా అందజేయవచ్చన్నారు.

ఎంఈవో–2గా సత్యనారాయణదొర బాధ్యతల స్వీకరణ



రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఎంఈఓ –2గా (ఎఫ్ఏసీగా) కె.వి.వి. సత్యనారాయణ దొర శనివారం బాధ్యతలు స్వీకరించారు. రంపచోడవరం ఎంఈఓగా పనిచేస్తున్న ఆయనను విద్యాశాఖ ఇక్కడ ఫుల్ అడిషినల్ చార్జ్ ఎంఈఓగా నియమించింది. ఇప్పటివరకు ఇన్‌చార్జ్ ఎంఈఓగా వ్యవహరించిన రాంబాబు నుంచి సత్యనారాయణ దొర చార్జ్ తీసుకొన్నారు.

గృహాల పనులు వేగవంతం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

రాజవొమ్మంగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ శాఖాధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో ఎల్.యాదగిరీశ్వరరావు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ మేరకు లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు, బిల్లుల చెల్లింపులు వంటి విషయాలపై అవగాహన కల్పించాలని, పనుల ప్రగతి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు మండలానికి పీఎంఏవై గ్రామీణ్ పథకం 2021–22లో యూనిట్‌కాస్ట్ రూ. 1.80 లక్షలతో 272 ఇళ్లు మంజూరు కాగా 43 పూర్తయ్యాయని, మరో 146 ప్రారంభించినట్లు, 83 గృహాలు పనులు ప్రారంభించలేదన్నారు. పీఎం జన్‌మన్ పథకం కింద 2023–24 ఆర్థిక సంవత్సరంలో పీవీటీజీలకు 515 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. వీటి యూనిట్ కాస్ట్ రూ. 2.39 లక్షలు కాగా ఇప్పటి వరకు 115 గృహాలు పూర్తయినట్టు తెలిపారు.

వంతెన నిర్మించాలని ఆందోళన



కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డలో ఆందోళన చేస్తున్న గిరిజన సంఘం నేతలు, గిరిజనులు

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామం వద్ద మత్స్యగెడ్డపై వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ శనివారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో పరివాహక ప్రాంత గిరిజనులు మత్స్యగెడ్డలో బోట్లుపై ఆందోళన నిర్వహించారు. వంతెన నిర్మించి నాటు పడవల ప్రమాదాలను నుంచి రక్షించాలని, వలలు, బోట్లు సైతం అందించాలని నినదాలు చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నేతలు ఎం ఎం.శ్రీను, త్రినాథ్, గాసిరాందొరలు మాట్లాడుతూ జోలాపుట్టు జలాశయం 1955లో నిర్మాణంతో పలు గ్రామాలు మత్స్యగెడ్డపై నాటు పడవల ప్రయాణాలు గతిగా మారి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కుమ్మరిపుట్టు వద్ద మత్స్యగెడ్డపై వంతెన కోసం ఎన్నో ఏళ్లగా స్థానికులు కోరుతున్నా పట్టించుకోనేవారే కరువైయారన్నారు. ఈ ప్రాంతంలో నాటుపడవల ప్రమాదాల్లో 15 మందికి పైగా మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల సమయాల్లో మాత్రమే అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు హామీలు ఇచ్చి తరువాత విస్మరిస్తున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లేనిపక్షంలో ఆ ప్రాంతీయ గిరిజనులతో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. గిరిజన సంఘం నేతలు రామదాసు, భీమరాజు, బాలు, కుమ్మరిపుట్టు, సుజనపేట, బీటా గ్రామాల గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి



రైతులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు

అనంతగిరి(అరకులోయ రూరల్): ఫారెస్ట్ భూములకు అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వాలని జెడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు తెలిపారు. మండల కేంద్రం తహసీల్దార్ కార్యలయం అవరణలో రోంపల్లి పంచాయితీ కరకవలస గ్రామ పోడు రైతులతో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ హక్కు చట్టం ఆమోదం పొందినా ఏళ్లు గడుస్తున్నా పాలకుల నిర్లక్ష్యంతో పూర్తిస్థాయిలో అమలుకావడం లేదన్నారు. ఆదివాసీలకు అడవిపై సర్వ హక్కు ఉన్నప్పటికీ పట్టాలకు నోచుకోలేక పోతున్నారని చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకు పోడు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆయన రైతులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్ మాణిక్యంనకు వినతిపత్రం అందజేశారు. గిరిజన సంఘం నాయకులు సన్యాసి, పూర్ణనంధు, గంగులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

నక్కపల్లి : సీతంపాలెం గ్రామంలో శనివారం సచివాలయ కార్యదర్శి జయప్రకాష్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్ ఆచార్యులు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, చేపట్టినా చట్టరీత్యా నేరమన్నారు. ఆడపిల్లల చదువు అవనికే వెలుగని పేర్కొంటూ వారిని చదివిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గ్రామంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది బ్యూలారాణి మాట్లాడుతూ మిషన్ శక్తి వందరోజుల ప్రణాళికలో భాగంగా రోజుకో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుడు కల్యాణ్, గ్రామంలో తల్లి దండ్రులు, ఏఎన్‌ఎం ఆదిలక్ష్మి, సత్యవతి, అంగన్‌వాడీ సిబ్బంది లక్ష్మి, అమ్మాజీ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సోషల్ ల్యాబ్



గంగవరం ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సోషల్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న హెచ్‌ఎం రామకృష్ణ




విద్యార్థులు మట్టితో చేసిన వివిధ వస్తువులు

గంగవరం : స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలు పి.ఉమాదేవి ఏర్పాటు చేసిన సోషల్ ల్యాబ్ ఆకట్టుకుంటుంది. విద్యార్థులకు సాంఘిక శాస్త్రంపై అవగాహన కల్పించేందుకు ఈ ల్యాబ్ ఏర్పాటు చేసినట్టు ఆమె చెప్పారు. ఈ ల్యాబ్‌ను పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.రామకృష్ణ శనివారం పరిశీలించి అభినందించారు. ఈ ల్యాబ్‌లో విద్యార్థులకు ఉపయోగపడే అనేక విషయాలు ఉన్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ పత్రికల్లో ప్రచురితమైన మహనీయుల వ్యాసాలు, నాయకులు జీవిత చరిత్ర పుస్తకాలు, చిత్రపటాలతో పాటు విద్యార్థులు మట్టితో తయారుచేసిన వివిధ వస్తువులను ప్రదర్శనలో ఉంచినట్టు ఆయన చెప్పారు. డిప్యూటీ వార్డెన్ ఎం.లావణ్య, ఉపాధ్యాయులు గంగాభావానీ, యువశక్తి హెల్త్‌కేర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, చెల్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ



అరకులో మొక్కలు పంపిణీ చేస్తున్న ఏపీవో, క్లస్టర్ ఏపీడీ పవన్‌కుమార్, నాయుడు



మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రమేష్‌బాబు, ఎంపీటీసీ వంశీ

అరకులోయ రూరల్: మండలంలోని భీంపోలు, గరుగుబిల్లి, గుమ్మకోట, కాశీపట్నం, కొత్తురు, చిల్లకలగెడ్డ, రొంపల్లి, ఎస్.ఆర్.పురం, గుమ్మ,లంగుపార్తి పంచాయతీల పరిధిలోని గిరిజన రైతులకు శనివారం ఉపాధి హామీ పథకం ద్వారా క్లస్టర్ ఏపీడీ పవన్ కుమార్, ఏపీవో నాయుడులు కలిసి 79 ఎకరాలకు సంబంధించి జీడిమామిడి మొక్కలను అందజేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇస్తున్న మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవలన్నారు. విడతల వారీగా అవసరమైన ప్రతి రైతుకు మొక్కలు అందిస్తామన్నారు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రంపచోడవరం: ముసురుమిల్లిలో శనివారంఎంపీటీసీ సభ్యుడు కుంజం వంశీతో కలిసి సర్పంచ్ కోసు రమేష్‌బాబుదొర 30 మంది రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సీతపల్లి గుడి మాజీ చైర్మన్ బొబ్బా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల పనులపై సర్వే

కొయ్యూరు: గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు మంజూరు చేసి వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సచివాలయ సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. నాడు మంజూరైన మరుగుదొడ్లను వాడకంలో ఉన్నది లేనిది నిర్ధారిస్తున్నారు. కేంద్రం గతంలో బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు వీలుగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరిగాయి.దీనిపై గ్రామాల్లో విస్తృత సర్వే చేస్తున్నారు.ఈ మేరకు ఇంటింటికీ వెళ్లి సచివాలయ సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు.

ఉన్నత విద్య అభ్యసించాలి



హుకుంపేటలో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేస్తున్న సీఐ నాయుడు. సిబ్బంది

వై.రామవరం: మండలంలోని తోటకూరపాలెం కేజీబీవీలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ ఎం.సంతోష్‌బాబు తదితరులు గంజాయి అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. విద్యార్థులు సెలవులకు గ్రామాలకు వెళ్లినపుడు స్థానికులకు గంజాయి దుష్ప్రరిణామాలను తెలియజేయాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ప్రిన్సిపాల్ కేవీవీ లక్ష్మి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బది పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలోని శనివారం జరిగిన వారపు సంతలో సీఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పరివర్తన కార్యక్రమంలో భాగంగా గంజాయి అనర్థాలపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా చట్టరీత్యా నేరమన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి కేసుల్లో చిక్కుకుంటే జీవితాలు నాశమవుతాయన్నారు. పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు



దేవరమడుగులులో పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది

వై.రామవరం: ప్రత్యేక పారిశుధ్య పక్షోత్సవాల్లో భాగంగా ఎంపీడీవో కె.బాపన్నదొర ఆదేశాల మేరకు మండలంలోని సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో సిబ్బంది ఆధ్వర్యంలో జోరుగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని దేవరమడుగులు గ్రామంలో శనివారం నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమల మందు పిచికారీ, తాగునీటి ట్యాంకులను శుభ్రంచేసి, క్లోరినేషన్ చేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.